క్లుప్తంగా

ములగాడ రోడ్డు మరమ్మతులు ప్రారంభం


పనులు చేపడుతున్న కార్మికులు

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు శివారు ప్రాంతమైన ములగాడ విలేజ్ నుంచి శ్రావణి షిప్పింగ్ మీదుగా మారుతీ సర్కిల్ వెళ్లే మార్గంలో ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. పూర్తిగా గుంతల మయం అయిన ఈ మార్గంలో ప్రయాణానికి ఉద్యోగులు, కార్మికులు నరకం చూస్తున్నారు. దీనిపై నిరసన వ్యక్తమవడంతో పాటు ములగాడ వాసులు వినతులు అందజేయడంతో ఎట్టకేలకు స్పందించి మంగళవారం నుంచి మరమ్మతులు ప్రారంభించారు.

నేటి సమ్మెను విజయవంతం చేయండి

గాజువాక: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్న డిమాండ్‌తో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని బీహెచ్‌ఈఎల్ సీఐటీయూ నాయకులు మంగళవారం ప్రచారం చేశారు. సంస్థ మెయిన్ గేటు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ నాయకుడు జీటీపీ ప్రకాష్ మాట్లాడుతూ కార్మిక హక్కులు, ఎనిమిది గంటల పని దినాల కోసం కార్మికవర్గం ఐక్యంగా పోరాడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.జగన్నాథరావు, సీతనాయుడు, వారాడ ఆనందరావు, కె.నారపరెడ్డి, సీహెచ్. మురళీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో సుమన్ అరుదైన ఘనత


సుమన్‌కు సర్టిఫికెట్లను అందిస్తున్న నిర్వాహకులు

గాజువాక: గాజువాకకు చెందిన సీనియర్ కరాటే కోచ్, నేషనల్ రిఫరీ కోరాడ సుమన్ కరాటే విద్యలో అరుదైన ఘనత దక్కించుకున్నారు. ఏసియన్ కరాటే ఫెడరేషన్ కుమిటీ విభాగంలో డిప్లమా, కాటా విభాగంలో న్యాయ నిర్ణేతగా డిప్లమాలు పొందాడు. శ్రీలంకలోని కొలంబోలో ఈనెల 2 నుంచి 6వ తేదీ వరకు సౌత్ ఏసియన్ కరాటే డు ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ క్యాడెట్, జూనియర్, అండర్ 21, సీనియర్ సౌత్ ఏసియా కరాటే ఛాంపియన్‌షిప్ 1వ అండర్ 14 సౌత్ ఏసియా కరాటే కప్, ఏకేఎఫ్ రిఫరీ అండ్ కోర్స్ ఎగ్జామినేషన్స్ పోటీల్లో సుమన్ అర్హత సాధించి సర్టిఫికెట్ పొందారు. ఈ పోటీలకు భారతదేశం నుంచి 48 మంది, వివిధ దేశాల నుంచి 187 మంది మాస్టర్లు పాల్గొన్నట్టు సుమన్ తెలిపారు. అయితే, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విశాఖకు చెందిన సుమన్ ఒక్కరే అర్హత సాధించారు. ఈ ఘనత సాధించిన ఆయన్ను పలు క్రీడా సంఘాలు, కరాటే కోచ్‌లు, పలువురు క్రీడాకారులు పెద్ద ఎత్తున అభినందించారు.

సౌత్ కోస్ట్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీగా శంకర్రావు


శంకర్రావును అభినందిస్తున్న జాతీయ కార్మిక నాయకులు

తాటిచెట్లపాలెం: కేంద్ర కేబినెట్ నిర్ణయం ప్రకారం నూతనంగా ఏర్పడిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు సంబంధించి, సౌత్ కోస్ట్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా జాతీయ రైల్వే కార్మిక నేత, ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ జాతీయ కోశాధికారి సి.హెచ్. శంకర్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల విజయవాడలో జరిగిన ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్, దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్‌ల సంయుక్త సమావేశంలో ఈయనను ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడనున్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ప్రస్థానంలో ఇది ఒక కీలకమైన మైలురాయిగా ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్, వాల్తేర్ డివిజన్, డివిజనల్ కో–ఆర్డినేటర్ పి.రామమోహనరావు, జోనల్ ప్రెసిడెంట్ ఆర్.వి.ఎస్.ఎస్. రావు తెలిపారు. కార్యక్రమం లో ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రా, ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ పట్నాయిని పాల్గొన్నారు.


లేబర్ జంక్షన్ వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు


61వ వార్డు మల్కాపురంలో..


పద్మనాభనగర్‌లో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు

మహానేతకు మనసారా నివాళి

మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆయన అభిమానులు ఆత్మీయ నివాళులర్పించారు. ఆయన జయంతిని వాడవాడలా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి మనసారా నివాళులర్పించారు. ఆయన పాలనను గుర్తు చేసుకున్నారు. మహానేత ఆశయాలను వైఎస్సార్‌సీపీ ద్వారా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తారని నేతలు చెప్పారు. సేవా కార్యక్రమాలు చేపట్టారు.

వాడవాడలా వైఎస్సార్ జయంతి


ప్రకాష్‌నగర్ లో..


60వ వార్డు గుల్లలపాలెంలో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ సురేష్, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు పిలకవానిపాలెంలో వైఎస్‌రాజశేఖరరెడ్డి విగ్రహానికి కార్పొరేటర్ గులిగిందల లావణ్య,వార్డు అధ్యక్షుడు గులిగిందల కృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేశారు.కార్యక్రమంలో నాయకులు గొందేశి సత్యనారాయణరెడ్డి, చుక్క వరలక్ష్మి,రాంబాబు,పిలక రమణ,సుందర్‌రావు,కన్నబాబు,శివ పాల్గొన్నారు.

- 59వ వార్డు గణపతినగర్‌లో వార్డు పార్టీ అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు.అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు భూపతి,సంపత్,ఖాన్,ఎదుర సత్యనారాయణ,పైడితల్లి,సన్యాసిరావు,పెద్దిరాజు పాల్గొన్నారు.
- 60వ వార్డు గుల్లలపాలెం హెచ్‌పీసీఎల్ గేటు వద్ద వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్ పాల్గొని కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. కార్యక్రమంలో 40, 62వ వార్డుల కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు,బల్లా లక్ష్మణరావు, 62వ వార్డు పార్టీ అధ్యక్షుడు భీశెట్టి గణేష్,వర్మ,వై.రాజు పాల్గొన్నారు.
- 61వ వార్డు మల్కాపురం జంక్షన్ వద్ద జరిగిన కార్యక్రమంలలో వార్డు పార్టీ అధ్యక్షుడు పిలక రామ్మోహన్‌రెడ్డి (పిలక రాము),ట్రేడ్ యూనియన్ నాయకులు భోగవల్లి నాగభూషణం,పీలా అనంత్,చట్టి నూకరాజుయాదవ్,బూస అప్పలరరెడ్డి, బూస వెంకటలక్ష్మి,వరలక్ష్మి,మంగ,సోనూ,ప్రసాద్, బద్రిరెడ్డి,నూనెల మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న 62వ వార్డు కార్పొరేటర్ లక్ష్మణరావు

92వ వార్డులో..

గోపాలపట్నం: దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతిని జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభనగర్‌లో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దొడ్డి కిరణ్, 92వ వార్డు అధ్యక్షుడు గొర్లె అప్పలస్వామి నాయుడు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొడ్డి కిరణ్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, 108, వంటి కార్యక్రమాలు ప్రవేశపెట్టి ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టారని కొనియాడారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆల్ఫా కృష్ణ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, పలు అనుబంధ సంఘాల అధ్యక్షులు పేడాడ జ్యోత్స్న, యల్లపు వేంకటేశ్వరరావు, చుక్క పైడిరాజురెడ్డి, ముత్యంశెట్టిరేణుక, రేఖ ఉషారాణి, కంపర రామకృష్ణ, రాజన్న, కొండాపు సత్తిబాబు, గణపతి, నీలాపు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.


పిలకవానిపాలెంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ లావణ్య

సంక్షేమ ప్రదాత వైఎస్సార్

సింధియా: జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీలో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బేతెల్ చర్చిలో పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలు, అప్పారావు, గణేష్‌మిశ్రా, గంటా వర్మ, కమల్‌నాయుడు, జామి కృష్ణ, దండి శ్యామ్, అన్నెపు సూర్యనారాయణ, బైరాగి నాయుడు, పెంట్ల కేశవరావు, గణపతి, పట్నాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 62వ వార్డు గుడివాడఅప్పన్నకాలనీలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు స్వర్గీయ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదప్రజలకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. వార్డు అధ్యక్షుడు భీశెట్టి గణేష్, డాక్టర్ సీహెచ్ ప్రభాకర్, భారతి, చంటి, లక్ష్మణరావు, రావాడ అప్పారావు, శ్రీను, నక్కా సూర్యనారాయణ, గణపతి, రామకృష్ణ, మసేనమ్మ, భారతి, కుమార్, వెంకటరత్నం, అప్పారావు తదితరుల పాల్గొన్నారు.

56వ వార్డులో..

కంచరపాలెం: జీవీఎంసీ 56వ వార్డు రామ్మూర్తిపంతులుపేట రైల్వేగేటు వద్ద వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఆదారి శ్రీనివాసరావు నేతృత్వంలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళులర్పించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వార్డు అధ్యక్షుడు ఆదారి శ్రీనివాసరావు


దుప్పట్లు పంపిణీ చేస్తున్న 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు

సంక్షేమానికి చిరునామా వైఎస్సార్



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ డిప్యూటీ మేయర్ శ్రీధర్, ఆల్ఫా కృష్ణ

విశాఖ విద్య: సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా వైఎస్సార్ ప్రతీ పేదవాడి గుండెల్లో నిలిచిపోయారని నగర పాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆల్ఫా కృష్ణ అన్నారు. మహానేత వైఎస్సార్ జయంతిని 52వ వార్డులో ఘనంగా నిర్వహించారు. ఏవీఎన్ జంక్షన్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజశేఖరరెడ్డి పేద ప్రజలు, రైతులకు చేసిన మంచి ఎప్పటికీ గుర్తు ఉంటుందన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ఆయన తనయుడు, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజల తరఫున పోరాడి వారికి మరింత చేరువవుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జియ్యాని మారుతీ, జియ్యాని విజయ్‌కుమార్, మహిళా విభాగం నాయకురాలు పేడాడ జ్యోత్స్న, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విమల విద్యాలయాన్ని ప్రారంభించాలని ధర్నా



విమల విద్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, తల్లిదండ్రులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌లోని విశాఖ విమల విద్యాలయాన్ని వెంటనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జి. రాము డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా నేటికీ పాఠశాలను ప్రారంభించకపోవడం దారుణమన్నారు. ఈ అంశంపై ఎంపీ శ్రీభరత్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ జోక్యం చేసుకోవాలన్నారు. ఉక్కు యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి విమల విద్యాలయం తెరిపించడం ద్వారా పేద, బడుగు వర్గాలకు చెందిన విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అజయ్ గుణశంకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంతటా అంధకారం

- వెలగని వీధి దీపాలు
- నిర్వహణలో అంతులేని నిర్లక్ష్యం
- పట్టించుకోని అధికారులు


సింధియా: వీధి దీపాల నిర్వహణలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజలు అంధకారంలో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. మల్కాపురం నుంచి సింధియా వరకు ఉన్న ప్రధాన రహదారిపై వీధి దీపాలు లేక, ఉన్నవీ వెలగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గతంలో షిప్‌యార్డ్ నుంచి హెచ్‌పీసీఎల్‌కు భారీ యంత్రాలను తరలించే ప్రక్రియలో మల్కాపురం నుంచి సింధియా వరకు ఉన్న వీధి దీపాలను, రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌తో సహా తొలగించారు. దీంతో చీకటి పడితే ఈ మార్గంలో ప్రయాణమంటేనే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. చీకటిలో ప్రయాణించడంతో అనేక రోడ్డు ప్రమాదాలు కూడా జరిగాయి. ఈ సమస్యలపై జీవీఎంసీ, విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు చీకటిలో ఆకతాయిల ఆగడాలు నానాటికీ మితిమీరుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో మద్యం సేవించి, రాత్రివేళల్లో విద్యుత్ దీపాలను పగలగొడుతున్నారు. దీనిపై కూడా అధికారుల స్పందన లేకపోయింది. ఇప్పటికైనా స్పందించి, వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలని, ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.


సింధియా నుంచి మల్కాపురం ప్రధాన రహదారిలో వెలగని వీధి లైట్లు


హెచ్‌పీసీఎల్ లేబర్ గేటు వద్ద వాహనాల వెలుగులో ప్రయాణిస్తున్న భారీ వాహనాలు

63వ వార్డులో..

జీవీఎంసీ 63వ వార్డు పరిధి క్రాంతినగర్, సింధియా నుంచి మల్కాపురం వరకు ఉన్న ప్రధాన రహదారిలో సైతం వీధిలైట్లు వెలగక నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ మార్గంలో వీధిలైట్లు వెలగకపోవడంతో రహదారి మొత్తం చీకటిమయమై ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. మరికొందరు టార్చిలైట్ల వెలుగులో ప్రయాణిస్తున్నారు. విష కీటకాలు, పాములు సంచరిస్తాయనే భయంతో పాదచారులు పరుగులు తీస్తూ గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. పాలకులు, అధికారులు స్పందించి, వీధుల్లో అంధకారం తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.


మల్కాపురం ప్రకాష్‌నగర్‌లో వెలగని వీధిలైట్లు

తరచూ ప్రమాదాలు



మల్కాపురం నుంచి సింధియా వరకు ఉన్న వీధిలైట్లు సరిగ్గా వెలగక చాలా ఇబ్బంది పడుతున్నాం. పైగా ఆ మార్గంలో ఒక పక్క భారీ వాహనాలను రోడ్డు మీదే రోజుల తరబడి నిలిపి ఉంచుతున్నారు. దీంతో చీకట్లో వాహనాలు సరిగ్గా కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే ఆ మార్గంలో వీధిలైట్లు పూర్తిగా వెలిగేలా చూడాలి.

– దాసరి రవి, మల్కాపురం

చీకట్లోనే ప్రయాణం



మల్కాపురం ప్రధాన రహదారులతో పాటు 62,63 వార్డుల్లోని పలు వీధుల్లో కూడా వీధిలైట్లు వెలగకపోవడంతో చీకటిలోనే ప్రయాణిస్తున్నాం. చీకటి పడితే బయటకు రావాలంటేనే భయంగా ఉంటోంది. అధికారులకు చాలాసార్లు ఫిర్యాదు చేసినా, వారం రోజుల కంటే ఎక్కువ వీధిలైట్లు వెలగడం లేదు. ఇప్పటికైనా సమస్యను పూర్తిగా పరిష్కరించాలి.

– సత్యనారాయణ, శ్రీహరిపురం

తిరుమలలో హరినామ సంకీర్తనకు మల్కాపురం వాసులు


తిరుమల కొండపై భజనకు వెళ్తున్న నీలాతి వెంకట గుణపతి బృందం

మల్కాపురం: జీవీఎంసీ 61వ వార్డు వెంకన్నపాలెం ప్రాంతానికి చెందిన శ్రీవాసుదేవ అన్నమయ్య సంకీర్తన సంస్థ ఆధ్వర్యంలో స్థానికంగా గల పలువురు వేంకటేశ్వరస్వామి భక్తులు తిరుమల కొండకు స్వామి సన్నిధిలో అఖండ హరినామ సంకీర్తన భజనకు తరలి వెళ్లారు. వెంకన్నపాలెం వద్ద శ్రీకృష్ణుని ఆలయం నుంచి మంగళవారం ఉదయం సంప్రదాయ పసుపు వస్త్రాలను ధరించి హరి భజన చేస్తూ వెళ్లారు. గురుపౌర్ణమి నుంచి మూడు రోజుల పాటు స్వామి సన్నిధానం వద్ద అఖండ హరినామ సంకీర్తన భజనను తన బృందంతో కలిసి చేస్తామని నిర్వాహకురాలు నీలాతి వెంకట గుణవతియాదవ్ వివరించారు.

సామాజిక అంశాలపై తోలు బొమ్మలాటతో అవగాహన

మల్కాపురం: పరిసరాల పరిశుభ్రత, దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య సూత్రాలు, మొక్కల పెంపకం వలన కలిగే లాభాలు, తడి పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వడం వంటి అంశాలపై ప్రజలకు తోలుబొమ్మలాట ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. హెచ్‌పీసీఎల్ సంస్థ సౌజన్యంతో తోలుబొమ్మలాట ప్రదర్శకులు పి.పవన్‌కుమార్ మంగళవారం సాయంత్రం ఈ ప్రదర్శన ఇచ్చారు. పలు సామాజిక అంశాలను ప్రజలకు తెలియజేశారు. పవన్‌కుమార్ మాట్లాడుతూ హెచ్‌పీసీఎల్ యాజమాన్యం సహకారంతో పారిశ్రామిక ప్రాంత పరిధితో పాటు నగరం నలుమూలలా ఇలాంటి ప్రదర్శనలను చేస్తున్నట్లు వివరించారు. తమ ప్రదర్శనకు ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తోందన్నారు.


ప్రకాష్‌నగర్ వద్ద తోలు బొమ్మలాట ప్రదర్శన

అప్పన్నకు వైభవంగా నిత్యకల్యాణం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి మంగళవారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలో వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను వేంజేపచేసి ఉదయం 9.30 నుంచి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలతో కల్యాణాన్ని ఘనంగా జరిపారు. ఉభయ దాతలకు స్వామి వారి అక్షింతలు, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు.


నిత్యకల్యాణంలో జీలకర్రబెల్లం ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

ఆహార భద్రతకు ప్రాధాన్యం



విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు

మురళీనగర్: జాతీయ ఆహార భద్రత చట్టం–2013 అమలు, పర్యవేక్షణలో భాగంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి. కాంతారావు నగరంలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. మురళీనగర్, పితాని దిబ్బ, దండు బజార్, జెండా వీధి, రామజోగిపేట, రైల్వే న్యూ కాలనీ, తాటిచెట్ల పాలెం ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ డిపోలు, పాఠశాలలను ఆయన పరిశీలించారు. ఈ తనిఖీల్లో అనేక లోపాలను గుర్తించినట్లు తెలుస్తోంది. పితాని దిబ్బ రేషన్ డిపోలో స్టాక్ బోర్డు లేకపోవడంతో నిర్వాహకులకు మెమో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. జెండా వీధిలోని రెండు రేషన్ డిపోల్లో సరుకు వ్యత్యాసం ఉన్నట్లు గమనించి, డిపో నంబర్లు 130, 131లపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైల్వే న్యూ కాలనీ 41వ నంబరు డిపోలో సరకులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ సరిగా లేదని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు.రైల్వే న్యూ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో 100 గుడ్లు వ్యత్యాసం కారణంగా ఐసీడీఎస్ అధికారులను చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ, విద్యాశాఖ, ఐసీడీఎస్, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీపీసీ వ్యవస్థాపక దినోత్సవం

పరవాడ: సమాజ అభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు సింహాద్రి ఎన్టీపీసీ కృషి చేస్తుందని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రాజెక్టు హెడ్ సమీర్‌శర్మ తెలిపారు. సంస్థ 28వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పరిపాలనా భవనం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ జెండాను ఆవిష్కరించారు వేడుకల్లో పాల్గొన్న సమీర్‌శర్మ మాట్లాడుతూ 1997 నుంచి ఇప్పటి వరకు సింహాద్రి ఎన్టీపీసీ సాగించిన ప్రయాణాన్ని వివరించారు. ఇది మొట్టమొదటి తీర ప్రాంత విద్యుత్ ప్రాజెక్టుగా పేర్కొన్నారు. సీఎస్సార్ కార్యక్రమాలతో పాటు పర్యావరణ పరిరక్షణ, సమాజాభివృద్ధి, సమ్మిళిత కార్యకలాపాలలో చురుకైన పాత్ర పోషిస్తోందన్నారు. వివిధ సందర్భాల్లో నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందించారు.